వ. ఇట్లు గని యయ్యుపాయంబువలన తనమగని యపాయంబు పాయు నని
నిశ్చయించి ౯౨

ఉ. 'పొమ్ము నృపాలపుత్ర! తలపువ్వులు వాడకయుండ నెమ్మదిన్
ర' మ్మనుపుష్పగంధివచనంబులకుం దరహాసభాసురా
స్యమ్ములరంగ నాతఁడు వెసం జనుచుండగఁ బౌరకాంత లో
'యమ్మరో! చూచితే యతనియాలికి నారయ నెట్టి గుండెయో ౯౩

ఆ. రోగయుతుఁడు గాఁడు, రూపహీనుఁడు గాఁడు,
వృద్ధు గాఁడు, దుర్వివేకి గాఁడు,
పడయ రాని రాచపట్టి నేమని పుచ్చె
బ్రహ్మరాక్షసునకు భక్షణముగ.' ౯౪

క. అనువారు తల్లిదండ్రులు
మునుకొని చెప్పంగ వినియు మొఱకుండై వ
చ్చినపిదప నిల్పఁగనునం
గనవశమా? చనినఁ జనియెఁ గా కనువారున్. ౯౫

క. నాఁ డెల్లవారు నీ పూఁ
బోఁడి వలదు మాను మనఁగఁ బుయిలోదక తాఁ
దూఁడరియై తఱియఁబడిన
వాఁ డితనికి నేఁడు వగవ వలద' నువారున్ ౯౬

వ ఇత్తెఱంగునం బెక్కండ్రు పెక్కువిధంబులం బలుకుచుండఁ నారత్నమండ
నుండు వివాహగమనోన్ముఖుండునుం బోలె సుముఖుండయ్యును నింద్రదత్త
ప్రముఖులగు సఖుల వీడుకొలిపి చంద్రశర్మాదులగు మేదినీసురులకు నమస్క
రించి నిలిపి తదాశీర్వాదంబులు తోడుగా నొక్కరుండును వెడలి యరుగునప్పు
డా పుష్పగంధియుఁ దనయుపాయంబు నెరపం బూని వానివెనుకనె యొక్క
తెయు నింతనంత నరుగుచుండె నంత నిక్కడ నమ్మహాపురుషుండు ౯౭

చ. అదె యపరాద్రిఁ గ్రుంకె నినుఁ డాఁకలి మిక్కుటమయ్యె నాకు, వాఁ
డిదె యరుదెంతు నంచుఁ జని యిప్పుడుఁ జేరఁడు రాక తక్కినన్
బ్రిదులఁగనీక రాజును పురిం గలమర్త్యుల నెల్లఁ బట్టి మ్రిం
గుదు' ననుచుండ నయ్యెడకు గొబ్బున వచ్చె నృపాలపుత్త్రుఁడున్. ౯౮

త్కార ! సుకృతార్థకై రవసుధాకర ! యాశ్రితపారిజాత ! సు
స్థిరవరదాత ! యోగిజనసేవిత ! శాస్త్రపురాణభావితా ! ౧౮౩

క. అవయవయుతపరతత్త్వా !
భువనత్రితయాంతరాత్మ ! పూర్ణమహత్త్వా !
భవనాశనితటినీతి
రవిహారా ! భాస్వదిందిరావనికీరా ! ౧౮౪

తో ట క వృ త్త ము

చందనకుంకుమసంయుతవక్షా !
కుందసుకుట్మలకోమలధామా !
వందితభక్తజనప్రియ ! యోగా
నంద ! యహోబలనాధ ! నృసింహా ! ౧౮౫

## గ ద్య ము

ఇది వాణీవరప్రసాదలబ్ధవాగ్విభవ తిక్కనామాత్యసంభవ
సుకవిజనవిధేయ అనంతయ నామధేయ ప్రణీతంబైన
భోజరాజీయంబను కావ్యంబునందు సర్వంబును
స ప్త మా శ్వా స ము

—: ० :—

